GHMC hmda TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout's, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శుక్రవారం 1-05-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# మాడ్గుల మండలంలో రెవెన్యూ రికార్డుల గందరగోళం




## సాధాబైనం భూములు ఇతరుల పేర్లకు మార్పిడి

**రంగారెడ్డి ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** రంగారెడ్డి జిల్లాలోని మాడ్గుల మండలంలో రెవెన్యూ రికార్డుల మార్పిడి వ్యవహారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చి తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. గతంలో సాధాబైనం ద్వారా భూములు కొనుగోలు చేసిన రైతులు ప్రస్తుతం తమ హక్కులను కోల్పోయే పరిస్థితి ఎదుర్కొంటున్నారు.నర్సయిపల్లి గ్రామ రెవెన్యూ లో సుమారు 20 నుండి 30 సంవత్సరాల క్రితం మండలానికి చెందిన పలువురు నిరుపేద రైతులు సాధాబైనం పద్ధతిలో భూములు కొనుగోలు చేసి అప్పటి నుండి సాగు చేస్తున్నారు. అయితే ఇప్పటివరకు వారికి పూర్తి హక్కు పత్రాలు అందలేదు. అదే గ్రామానికి చెందిన ఓ పైరవి కారి ఈ లోపాన్ని ఆసరాగా తీసుకుని కొందరు రియల్ ఎస్టేట్ దళారులు, రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై సంబంధం లేని వ్యక్తుల పేర్లపై ఆ భూములను ఆన్‌లైన్ రికార్డుల్లో నమోదు చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.బాధితుల వివరాల ప్రకారం, దాదాపు 20 ఎకరాల భూమి ఈ విధంగా అక్రమంగా ఇతరుల పేర్లకు మార్పిడి చేయబడిందన్నారు. ఏళ్ల తరబడి కబ్జాలో ఉంటూ సాగు చేస్తున్న తమ భూములు ఇలా మారిపోవడం పట్ల రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ వ్యవహారంపై బాధితులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయగా, పూర్తి స్థాయి విచారణ జరిపి అక్రమ మార్పిడులను రద్దు చేసి, అసలైన యజమానులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. రెవెన్యూ శాఖలో గతం లో జరిగిన ఇలాంటి ఘటనలపై పూర్తి స్థాయి లో విచారణ జరిపి బాధితుల పై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



# ఈ కేవైసీని తక్షణం రద్దు చేయాలి

- 200 రోజుల పని దినాలు కల్పించి, రోజు కూలీ 800 వందల రూపాయలు ఇవ్వాలి
- రాష్ట్ర ప్రభుత్వం భూమిలేని పేదలకు ఇస్తానన్న 12 వేల వెంటనే ఇవ్వాలి
- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ



# ప్రభుత్వం అవకాశాలను మహిళలు అందిపుచ్చుకోవాలి: జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

# కాళేశ్వరం ప్రాజెక్ట్ పనులపై వేగం పెంచండి: ఇరిగేషన్ కార్యదర్శి శ్రీధర్ ఆదేశాలు



# కాళేశ్వరం ప్రాజెక్ట్ పనులపై వేగం పెంచండి:
# ఇరిగేషన్ కార్యదర్శి శ్రీధర్ ఆదేశాలు

**- మేడిగడ్డ, అన్నారం బ్యారేజీల్లో పనుల పురోగతిపై సమీక్ష - బోర్ హోల్స్ పనులపై ప్రత్యేక దృష్టి - అదనపు సిబ్బంది నియామకం, పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచన - సిబ్బందికి వసతి, విద్యుత్, నీటి సౌకర్యాలపై ఆదేశాలు**

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి** కాళేశ్వరం ప్రాజెక్టు లో భాగమైన మేడిగడ్డ లక్ష్మీబ్యారేజి, అన్నారం సరస్వతి బ్యారేజీలను గురువారం ఇరిగేషన్ కార్యదర్శి శ్రీధర్ జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మేడిగడ్డ లో కొనసాగుతున్న బోర్ హోల్స్ పనుల పురోగతిని అధికారులను అడిగితెలుసుకున్నారు. మేడిగడ్డ, అన్నారం ప్రాజెక్ట్ ల వద్ద అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసి పనులను వేగవంతం చేయాలని సూచించారు. సిబ్బంది కోసం గతంలో సీఆర్పీఎఫ్ పోలీసులు ఉపయోగించిన షెడ్లను పరిశీలించి సిబ్బంది ఉండేందుకు విద్యుత్, నీటి సౌకర్యం కల్పించాలని సూచించారు. అనంతరం అన్నారంలోని ఇరిగేషన్ కార్యాలయం వద్ద అదనపు సిబ్బంది వసతి కొరకు గదులను పరిశీలించారు. అన్నారం ప్రాజెక్ట్ అప్ స్ట్రీమ్ ను పరిశీలించి బోర్ హోల్స్ పనులను ప్రారంభించాలని ఆదేశించారు. ప్రాజెక్టులో సాంకేతిక పరిశీలన పనులను శుక్రవారం నుంచి ప్రారంభించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టుకు సంబంధించిన సాంకేతిక పరీక్షలను దశల వారీగా చేపట్టాలని, అందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు తక్షణమే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా పరిశీలన పనుల్లో పాల్గొనే సిబ్బందికి అవసరమైన వసతి సౌకర్యాలు కల్పించాలన్నారు. డ్రిల్లింగ్ పనులు చేపట్టేటప్పుడు గట్టి శిలా పొర వచ్చేంతవరకు



కొనసాగించాలని సూచించారు. ప్రాజెక్టులో వివిధ దశల్లో సాంకేతిక పరీక్షలు నిర్వహిస్తూ పనుల నాణ్యతను నిర్ధారించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యుత్ సరఫరాను నిరంతరం అందుబాటులో ఉంచాలని, ప్రతిరోజు ఇరిగేషన్ అధికారులు పనులను సమగ్రంగా పర్యవేక్షించాలని ఆయన తెలిపారు. ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా పనులను వేగవంతంగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఈఎన్సి రమేష్ కుమార్, సీఈ శ్రీనివాస్ గుప్తా, ఈఈలు తిరుపతిరావు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఈ కేవైసీని తక్షణం రద్దు చేయాలి

**రాజపేట, ఏప్రిల్ 30(క్రైమ్ మిర్రర్):** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కార్మికులను ఇబ్బంది పెడుతు ఉపాధికి దూరం చేస్తున్న ఈ కేవైసీని వెంటనే రద్దుచేసి, సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించి, రోజు కూలీ 800 రూపాయలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు భూమిలేని ప్రతి పేద కుటుంబానికి సంవత్సరానికి 12వేల రూపాయలు ఇస్తానన్న హామీని తక్షణం అమలు చేయాలని కోరారు.



గురువారం రాజపేట మండల ఎంపీడీవో కార్యాలయం ముందు ఉపాధి హామీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించిన అనంతరం " ధర్నా" కార్యక్రమాన్ని నిర్వహించి సూపరిండెంట్ కు డిమాండ్స్ తో కూడిన మెమొరండాన్ని అందించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండే ఉపాధి హామీని ఎత్తివేయడానికి అనేక కుట్రలు చేస్తూ కొత్త కొత్త జీవోలు తెచ్చి ముఖ ఆధారిత ఫోటోలతో కూలీలను కష్టాలపాలు చేస్తుందని విమర్శించారు. మరోపక్క 2005లో అనేక పోరాటాల ఫలితంగా వచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి జి రామ్ జీ పథకం తెచ్చారని అన్నారు. పాత చట్టంలో కార్మికులకు అన్ని రకాల హక్కులు, పని కోసం అడగగానే పని ఇవ్వడం, జాబు కార్డుకు దరఖాస్తు చేసుకుంటే ఇచ్చేవారని అన్నారు. కానీ నేటి మోడీ తీసుకొచ్చిన జిరాంజీ పథకంలో కార్మికులకు ఉపయోగపడే ఏ ఒక్క హక్కు లేదని భూస్వాముల, పెట్టుబడిదారుల, పాలకుల దయాదాక్షనాల మీద కార్మికులు ఆధారపడి జీవించే విధంగా చట్టాన్ని రూపొందించారని విమర్శించారు. ఇప్పటికే చేసిన పనికి వేతనాలు సకాలంలో అందకపోవడం, నెలల తరబడి బకాయిలు పేరకపోవడం వల్ల కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. మరోపక్క కఠినమైన వాతావరణం పరిస్థితులలో ప్రధానంగా ఎండలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం కూడా దక్కడం లేదని ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికైనా పని ప్రదేశంలో తాగునీరు, నీడ కోసం టెంటు, ప్రథమ చికిత్స కోసం మెడికల్ కిట్టు వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించి, రోజు కూలీ 800 ఇవ్వాలని అన్నారు. పని ప్రదేశంలో కార్మికులు గాయపడితే వైద్య ఖర్చులు మొత్తం ప్రభుత్వమే భరించాలని, ప్రమాద బీమా సౌకర్యం కూడా అందించాలని కోరారు. ఉపాధి హామీ పథకం అమలులో కీలక పాత్ర పోషిస్తున్న ఏపీఓలకు, టెక్నికల్ అసిస్టెంట్లకు, ఫీల్డ్ అసిస్టెంట్లకు వేతన బకాయిలను వెంటనే విడుదల చేయాలని, వారందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌల్, జిల్లా కమిటీ సభ్యులు కటికల రామచంద్రం పాల్గొని మాట్లాడగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు గంధమల్ల రాజయ్య, కార్యదర్శి కట్ట రవికుమార్, ఉపాధ్యక్షులు ఇంజ మైసయ్య, భీమన బాలయ్య, సహాయ కార్యదర్శులు కొమ్ము ఎల్లమ్మ, పులి పెద్ద రేణుక, మండల నాయకులు గొల్లూరి ప్రభాకర్, పులి చిన్న రేణుక, దొరగొల్ల కరుణాకర్, అనుప సత్యలక్ష్మి, ఉపాధి హామీ కార్మికులు ఉప్పరి గోపాల్, అనసూయ, పద్మ, చంద్రమ్మ, మల్లమ్మ, బాలయ్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం అవకాశాలను మహిళలు అందిపుచ్చుకోవాలి: జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, ఏప్రిల్ 30 (క్రైమ్ మిర్రర్)** జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, సెర్ప్ ప్రాజెక్టు మేనేజర్ భారతి తదితరులతో కలిసి స్వయం సహాయక సంఘాల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని స్వయం సహాయక సంఘాల మహిళలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఉపాధి అవకాశాలను విస్తరించుకోవాలని సూచించారు. పెట్రోల్ బంకులు, డెయిరీలు, సోలార్ పవర్ ప్లాంట్లు, స్టిచింగ్,ప్లంబింగ్ వంటి విభిన్న రంగాల్లో మహిళలు ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. మహిళల సామర్థ్యాభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న 100 రోజుల శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. శిక్షణ పూర్తయ్యాక సర్టిఫికెట్లు అందజేసి, వారి నైపుణ్యాల ఆధారంగా ఉపాధి అవకాశాలు కల్పిస్తామని పేర్కొన్నారు. మార్కెట్లో అధిక డిమాండ్ ఉన్న రంగాలను గుర్తించి సహాయక సంఘాలు తమ కార్యకలాపాలను విస్తరించాలని సూచించారు. జిల్లా కేంద్రంలో నిర్మించిన మహిళా శక్తి భవన్ను శిక్షణ కార్యక్రమాలకు వినియోగించుకోవాలని తెలిపారు. ప్యాడీ కమిషన్లో సుమారు 65 శాతం స్వయం సహాయక సంఘాలకు చేరిందని వెల్లడించారు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని వచ్చే పంట సీజన్కు అవసరమైన విత్తనాల ఎంపికలో కూడా సంఘాల సభ్యులు భాగస్వామ్యం కావాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం జిల్లాలో పురోగతిలో ఉందని, జిల్లా సమాఖ్య సభ్యులు ఆర్థికంగా లబ్ధి పొందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మెషిన్, సెంట్రింగ్,సిమెంట్ ఇటుక యూనిట్ల స్థాపనకు ఉన్న అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. ఇందిరా మహిళా శక్తి, పీఎంఎఫ్ఎంఈ పథకాల ద్వారా ఆర్థిక సహాయం, శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సమాఖ్య ప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పని ప్రదేశంలో కార్మికులకు ఓఆర్ఎస్ ప్యాకేట్లను పంపిణీ చేసిన సర్పంచ్లు

**ఆత్మకూరు ఎం గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్, తిమ్మాపురం గ్రామ సర్పంచ్ కోస్న లక్ష్మికిష్టయ్య యాదవ్**

**ఆత్మకూరు ఎం, ఏప్రిల్ 30/క్రైమ్ మిర్రర్:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం గురువారం రోజున మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ మరియు తిమ్మాపురం గ్రామంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ కోస్న లక్ష్మికిష్టయ్య యాదవ్ వారివారి గ్రామాల్లో ఉపాధి హామీ పని ప్రదేశానికి వెళ్లి ఉపాధి హామీ కార్మికులకు నీడను,మంచినీటిని,సమకుర్చీ కార్మికులకు ఓఆర్ఎస్ ప్యాకేట్లను పంపిణీ చేశారు. అనంతరం వారు కార్మికులతో మాట్లాడుతూ పనికి ఉదయం వచ్చి కేవైసీ ఫోటోలు దిగి త్వరగా పనులు ముగించుకునీ వెళ్ళాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయాగ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఏ శేఖర్, సిహెచ్ జనరంజన్, ఆశావర్కర్లు రజిత, భాగ్యమ్మ, ఏఫ్ఏలు సత్యనారాయణ, రవీందర్ రెడ్డి, గ్రామ పంచాయతీ సిబ్బంది కిష్టయ్య, మచ్చగిరి, అనిల్ కుమార్,ఆయాగ్రామాల ఉపాధి హామీ కార్మికులు పాల్గొన్నారు.





క్రైమ్ మిర్రర్

# గోమాతకు 'రాజ్యమాత' హోదా కావాలి

**- గోవధపై సంపూర్ణ నిషేధం కోరిన గోసంరక్షణ సమితి**


**- ఎమ్మార్వో రాజేశ్వరరావుకు వినతిపత్రం**

**- గోరక్షణపై కఠిన చట్టాల డిమాండ్**



క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి జయశంకర్ జిల్లా పలిమెల మండలంలో గోసంరక్షణ సమితి సభ్యులు గోమాత రక్షణకు సంబంధించి కీలక డిమాండ్లతో ముందుకు వచ్చారు. గోమాతను "రాజ్యమాత"గా అధికారికంగా గుర్తించాలని, గోవధను పూర్తిగా నిషేధించాలని కోరుతూ సభ్యులు స్థానిక ఎమ్మార్వో రాజేశ్వరరావు కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సమితి సభ్యులు మాట్లాడుతూ, భారతీయ సంస్కృతిలో గోమాతకు విశిష్ట స్థానం ఉందని తెలిపారు. గోమాతను ఆధ్యాత్మికంగా, ఆర్థికంగా, వ్యవసాయ రంగంలో ఎంతో ప్రాధాన్యమున్నదిగా భావిస్తూ, ప్రభుత్వం దీనిపై ప్రత్యేక చట్టాలు తీసుకురావాలని కోరారు. గోవధపై కఠినమైన నిషేధం అమలు చేయడం ద్వారా పశుసంవర్ధక రంగం అభివృద్ధి చెందుతుందని, రైతులకు కూడా మేలు జరుగుతుందని వారు అభిప్రాయపడ్డారు. అలాగే, గ్రామీణ ప్రాంతాల్లో అనాధ గోవుల సంరక్షణ కోసం గోశాలలు ఏర్పాటు చేయాలని, వాటికి ప్రభుత్వ సహాయం అందించాలని సూచించారు. గోమాత రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, సమాజం మొత్తం ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఎమ్మార్వో రాజేశ్వరరావు వినతిపత్రాన్ని స్వీకరించి, సంబంధిత అధికారులకు ఈ విషయాన్ని తెలియజేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గోసంరక్షణ సమితి సభ్యులు సూరం మహేష్ రెడ్డి, రత్న రవికుమార్, గుడిసెల లక్ష్మారెడ్డి స్థానిక నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు వేగం పెంచాలి: కలెక్టర్ కుమార్ దీపక్






**నర్సింగ్ కాలేజీ, ఆసుపత్రి నిర్మాణాలపై పరిశీలన**

మంచిర్యాల,ఏప్రిల్ 30(క్రైమ్ మిర్రర్) జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. గురువారం మంచిర్యాల పట్టణంలోని సాయికుంట ప్రాంతంలో నిర్మాణం లో ఉన్న ప్రభుత్వ నర్సింగ్ కళాశాల పనులను ఆయన పరిశీలించారు.ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం దిశగా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ఆలస్యం కాకుండా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. కాలేజ్ రోడ్డులో నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి, క్రిటికల్ కేర్ విభాగాల పనుల పురోగతిని సమీక్షించారు. ప్రజలకు మెరుగైన,వేగవంతమైన వైద్య సేవలు అందించేందుకు రూ.129.25 కోట్ల వ్యయంతో ప్రభుత్వ ఆసుపత్రి, రూ.23.75 కోట్లతో క్రిటికల్ కేర్ విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పనుల నాణ్యతకు భంగం కలగకుండా వేగాన్ని పెంచి గడువులోగా పూర్తి చేయాలని, గుత్తేదారులతో సమన్వయం సాధించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం రాజస్వ మండల అధికారి కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్, ఆర్డీవో శ్రీనివాస్‌రావుతో కలిసి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై సమీక్ష నిర్వహించారు. భారత జాతీయ రహదారుల సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన జాతీయ రహదారి 63, 163జి ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ, పరిహారం దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.


# మాడ్గుల తహసీల్దార్ కార్యాలయంలో 'ఫీల్డ్' మాయాజాలం.. విధులకు సిబ్బంది పంగనామాలు!

క్రైమ్ మిర్రర్ (రంగారెడ్డి ప్రతినిధి): మాడ్గుల మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం సమస్యలకు నిలయంగా మారింది. ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన అధికారులే సమస్యగా తయారయ్యారని స్థానికులు మండి పడుతున్నారు. ముఖ్యంగా కార్యాలయం లోని జీపీఓ లు, ఇతర సిబ్బంది తమ ఇష్టానుసారంగా విధులకు హాజరవుతూ సామాన్యులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఫీల్డ్ పేరుతో 'మాయ కార్యాలయానికి వచ్చే ప్రజలకు సిబ్బంది ఎవరూ సీట్లలో కనిపించడం లేదు. ఎక్కడ అని ప్రశ్నిస్తే ఫీల్డ్ విజిట్ లో ఉన్నారనే సమాధానం వినిపిస్తోంది. కానీ, నిజానికి వారు ఫీల్డ్‌లో ఉన్నారా లేదా వ్యక్తిగత పనుల్లో ఉన్నారా అన్నది ఎవరికీ అర్థం కావడం లేదు. ఉదయం 11 గంటలైనా కుర్చీలు ఖాళీగా దర్శన మిస్తుండటంతో, దూరాభారం నుంచి వచ్చే వృద్ధులు, రైతులు




గంటల తరబడి వేచి చూడాల్సి వస్తోంది. ధరణి సమస్యలు, కుల ధృవీకరణ పత్రాలు, ఇతర రెవెన్యూ పనుల కోసం వచ్చే ప్రజల విన్నపాలను బుట్టదాఖలు చేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రేపు రా మాపు రా అంటూ కార్యాలయాల చుట్టూ తిప్పించుకోవడం అలవాటుగా మారిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి, బయోమెట్రిక్ హాజరును కఠినతరం చేయాలని, విధుల్లో నిర్లక్ష్యం వహించే వారిపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# మత్స్యాద్రిలో ఘనంగా శ్రీ నృసింహ స్వామి కళ్యాణ మహోత్సవం



క్రైమ్ మిర్రర్ వలిగొండ: యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో వెలిసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీమత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం, దశావతారములలో మొదటి అవతార మైన శ్రీ నృసింహావతారం వైశాఖ,శుద్ధ, చతుర్దశి,స్వాతి నక్షత్రములో సంధ్యాసమయంలో ఆవిర్భవించారు.శ్రీ నృసింహ స్వామి జయంతిని పురస్కరించుకొని దేవస్థానం యందు గురువారం శ్రీ నృసింహ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగినది.ఉ.8.30 ని.లకు శ్రీ స్వామి వారికి 108 కలశాలతో అభిషేకం, ఉ.10.00గం.లకు శ్రీ స్వామి వారి కళ్యాణ మహోత్సవం, ఉ.11.30 ని.లకు శ్రీస్వామి వారికి లక్ష పుష్పార్చన నిర్వహించారు,ఆ తర్వాత భక్తులందరికి అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో కార్యనిర్వాదికారి సల్వాది మోహన్ బాబు వెంకటాపురం గ్రామ సర్పంచ్ కలమ్మ యాదయ్య వార్డ్ నెంబర్ మహేష్ వెంకటాపురం సెక్రటరీ భక్తులు అర్చకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదం ఒకరికి తీవ్ర గాయాలు

**- లెంకలగడ్డ వద్ద బొలెరో ఢీకొని ఇద్దరు అధికారులు గాయపాటు**

**- తలకు తీవ్ర గాయాలతో ఒకరిని వరంగల్ ఎంజీఎంకు తరలింపు**

క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి జయశంకర్ జిల్లా పలిమెల మండలంలోని లెంకలగడ్డ గ్రామం సమీపంలో గురువారం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. భూపాలపల్లి అటవీ శాఖకు చెందిన అధికారులు చంద్రశేఖర్, శ్రీకాంత్ ఇన్స్పెక్షన్ నిమిత్తం ద్విచక్ర



వాహనంపై వెళ్తుండగా, ఎదురుగా అతివేగంగా వచ్చిన బొలెరో వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు అధికారులకు తలపై తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు వెంటనే స్పందించి గాయపడిన వారిని ఆసుపత్రులకు తరలించారు. వారిలో ఒక అధికారి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం వరంగల్‌లోని ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. మరో అధికారిని జిల్లా కేంద్రంలోని 100 పడకల ఆసుపత్రిలో చేర్చి చికిత్స అందిస్తున్నారు. ప్రమాదంపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. ప్రమాదానికి కారణమైన బొలెరో వాహనంపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులను పరిశీలించిన శంకరపల్లి మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్


క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి శంకరపల్లి మున్సిపాలిటీ 1వ వార్డు ఆదర్శ్ నగర్‌లో జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులను మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో 1వ వార్డు కౌన్సిలర్ ఎర్రోళ్ల ఆనంద్, మాజీ కౌన్సిలర్ చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు. చైర్మన్ మాట్లాడుతూ పనులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా జరగాలని, కాంట్రాక్టర్లు బాధ్యతతో పని చేసి చిరస్థాయిగా నిలిచే విధంగా నిర్మాణం చేయాలని సూచించారు.ం శంకరపల్లి మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు తాను నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.



### "పది" ఫలితాల్లో తంగడపల్లి జడ్.పి.హెచ్.ఎస్

# విద్యార్థుల విజయకేతనం

**చౌటుప్పల్,ఏప్రిల్ 30,క్రైమ్ మిర్రర్ :** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి జడ్పీహెచ్ఎస్ లోని విద్యార్థులు 2025–26 విద్యా సంవత్సరపు పదవ తరగతి లో ఉత్తమ ఫలితాలు సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి.భార్గవి తెలిపారు. బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో పాఠశాలకు చెందిన మొత్తం 57 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరు కాగా 57 మంది విద్యార్థులు 100 % ఉత్తీర్ణతతో ఉత్తమ ఫలితాలు సాధించారని సంతోషం వ్యక్తం చేశారు.మనస్విని 562/600,మాధురి 560/600,శైలి 542/600, పునీత్ కుమార్530/600, సహన 520/600, స్నేహ 515 /600, హన్సిక 500/600 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయురాలు డి భార్గవి, ఉపాధ్యాయులు డి.వెంకటేశ్వర్లు, అంతటి వెంకటేశం, సరళ, డి యాదయ్య, ఏ లింగయ్య, మహేశ్వరి, రమాదేవి, ప్రతిమ, పద్మావతి, నీరజ,కిరణ్ లు శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థుల ఉత్తమ ఫలితాల సాధనకు కృషిచేసిన అధ్యాపకులను అభినందించారు. సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రధానోపాధ్యాయురాలు డి భార్గవి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



# సమ్మర్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి



**చందానగర్ క్రైమ్ మిర్రర్ :** చందానగర్ డివిజన్ పీజేఆర్ స్టేడియంలో సీఎంసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమ్మర్ కోచింగ్ క్యాంప్–2026ను పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజన, స్పోర్ట్స్ అడిషనల్ కమిషనర్ సుభద్ర, జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ మాలెంపాటి, మియాపూర్ సర్కిల్ డీసీ శశిరేఖ, శేరిలింగంపల్లి సర్కిల్ డీసీ సేవా ఇస్లావత్, సీనియర్ నాయకుడు రఘునాథ్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ.. ఏప్రిల్ 25 నుంచి మే 31 వరకు కొనసాగే ఈ క్యాంపును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. చదువుతో పాటు శారీరక దారుఢ్యం, మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయన్నారు. గతంలో సీఎంసీ క్యాంపుల్లో శిక్షణ పొందిన పుల్లెల గోపీచంద్, పీవీ సింధు లాంటి క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించి దేశానికి పేరుతెచ్చారని, వారిని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు సైతం తమ పిల్లల్లోని నైపుణ్యాలను గుర్తించి ప్రోత్సహించినప్పుడే వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. ఎండ తీవ్రత నేపథ్యంలో చిన్నారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు కనీస జాగ్రత్తలు తీసుకోవాలని, మెరుగైన మౌలిక వసతులతో శిక్షణ అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రవీందర్ రావు, నాయకులు ప్రసాద్, అక్బర్ ఖాన్, ఓ.వెంకటేష్, నరేందర్ బల్లా, విద్యార్థులు పాల్గొన్నారు.

# వయోవృద్ధుల డే కేర్ సెంటర్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్

**-వృద్ధుల ఆరోగ్యాన్ని కాపాడడంలో వైద్యుల పాత్ర కీలకం...**

**-వృద్ధులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలి...**

**-జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**



**యాదాద్రి జిల్లా,ఏప్రిల్ 30, క్రైమ్ మిర్రర్ :** బీబీనగర్ మండల కేంద్రంలోని వయోవృద్ధుల డే కేర్ సెంటర్‌ను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా సెంటర్‌లో అందిస్తున్న సేవలపై సమగ్రంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు.డే కేర్ సెంటర్‌లో ప్రస్తుతం ఎంత మంది వయోవృద్ధులు సేవలు పొందుతున్నారనీ అడిగి తెలుసుకున్నారు. వారికి అవసరమైన సౌకర్యాలు, ఆహారం, వైద్య సేవలు సక్రమంగా అందుతున్నాయా అనే విషయాలను పరిశీలించారు. అలాగే సెంటర్‌లో ఎంత మంది సిబ్బంది పనిచేస్తున్నారని ఆరా తీశారు. వృద్ధులు విశ్రాంతి తీసుకునే గదులను కలెక్టర్ పరిశీలించి, పరిశుభ్రత, సౌకర్యాల నిర్వహణపై సూచనలు ఇచ్చారు. వృద్ధులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలన్నారు.డే కేర్ సెంటర్‌లో ఉన్న డాక్టర్, మెడికల్ సిబ్బందితో మాట్లాడి వృద్ధులకు అందిస్తున్న వైద్య సేవలు, చికిత్స విధానాలపై వివరాలు తెలుసుకున్నారు. వృద్ధుల ఆరోగ్యాన్ని కాపాడటంలో వైద్య సిబ్బంది పాత్ర కీలకమని, వారికి అవసరమైన అన్ని రకాల చికిత్సలు సమయానికి అందించాలన్నారు. వయోవృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ పగటి కలలు కనడం మానుకోవాలి

**తెలంగాణ పిసిసి,బిఆర్ఎస్ అధ్యక్షులను ముఖ్యమంత్రి అభ్యర్థులను ఓడించిన ఘనత బీజేపీదే ..**

**బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్..**



**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్)** పెగడపెల్లి: తెలంగాణలో బిజెపి పార్టీ మొలకెత్తే పరిస్థితి లేదని కాంగ్రెస్ పార్టీకి మరే పార్టీ పోటీ కాదని ప్రత్యామ్నాయం లేదని పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ విమర్శించారు. తెలంగాణలో బిజెపి ఎక్కడుందో తెలుసుకోవడానికి అప్పటి పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి గెలిచిన మల్కాజిగిరి పార్లమెంట్ స్థానం నుండి మరియు ప్రస్తుత పిసిసి అధ్యక్షుడు సొంత జిల్లా నిజామాబాద్ లో బీజేపీ అభ్యర్థులుగా పోటీ చేసిన ఈటెల రాజేందర్ ధర్మపురి అర్వింద్ పార్లమెంటు సభ్యులుగా గెలిచారని ముఖ్యమంత్రి సొంత జిల్లాలో ఎమ్మెల్సీగా బిజెపి అభ్యర్థి గెలిచారని అంతే కాకుండా ముఖ్యమంత్రి సొంత జిల్లాలో పార్లమెంట్ ఎన్నికల్లో కూడా బిజెపి అభ్యర్థి విజయం సాధించారని అంతే కాకుండా ముఖ్యమంత్రి అసెంబ్లీకి పోటీ చేసిన కామారెడ్డి నియోజకవర్గంలో కూడా బిజెపి అభ్యర్థి వెంకట రమణారెడ్డి విజయం సాధించారన్న విషయం పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మరిచిపోకూడదని అన్నారు. ప్రధాని పదవిని రాహుల్ గాంధీ త్యాగం చేశారని చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా అర్థరహితంగా ఉన్నాయని ఎద్దేవాచేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఇచ్చిన ఆరు గ్యారంటీలు 420 హామీలు 2023 డిసెంబర్ 9 రోజున సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండున్నర ఏళ్లు గడిచినా కూడా ఎందుకు అమలు చేయలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన రెండున్నర ఏళ్లలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అభివృద్ధి చెందినారే తప్ప తెలంగాణ రాష్ట్రం ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని ఇప్పటివరకు ఏ ఒక్క రోడ్డు మీద తట్టెడు మట్టి పోసిన దాఖలాలు లేవని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే ప్రజల విశ్వాసం కోల్పోయిందని అందుకే తర్వాత జరిగిన ఎంపీ ఎన్నికల్లో ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రజలు బీజేపీకి పట్టం కట్టారన్న విషయం తెలుసుకోవాలని అన్నారు.

# జానపద గ్రామీణ వృత్తి కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి





**ప్రజానాట్యమండలి యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు**

**ఆత్మకూరు ఎం, ఏప్రిల్ 30:** జానపద గ్రామీణ వృత్తి కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు అన్నారు. గురువారం రోజున ఆత్మకూరు(ఎం)మండలంలోని కళాకారుల సమస్యల కోసం అధ్యయనం చేయడం జరిగింది. పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు మాట్లాడుతూ గ్రామీణ వృత్తి కళాకారులైన సింధు, యక్షగానం, బాగోతం, చెక్కభజన, కాటిపాపలు, గంగిరెద్దులు, ఒగ్గుడోలు, బైండ్ల, కోలాటం,యాదాద్రి భువనగిరి జిల్లాలో వృత్తినే నమ్ముకుని జీవిస్తున్న కళాకారులు అనేకమంది ఉన్నారు.పండుగ పబ్బాలలో అవమానాలు వివక్షతకు గురవుతున్న టువంటి జానపద గ్రామీణ వృత్తి కళాకారులు ఈ జిల్లాలో ఉన్నార ని వారిని వివక్షతకు గురికాకుండా అవమానాలు ఎదురుగాకుండా ప్రభుత్వం ఆదుకోవాలనీ, అలాగే కళాకారుల వేషధారణకు అయ్యేటువంటి ఖర్చులు ప్రభుత్వమే భరించాలని వారు డిమాండ్ చేశారు.ఇంకా కొన్ని గ్రామాలలో వివక్షత అంటరానితనం ఇంకా వెంటాడుతూనే ఉన్నది. బంతి భోజనాల కాడ కార్యక్రమాలు నిర్వహించే కాడ ఆత్మకూరు(ఎం) మండలం తుక్కాపురం గ్రామంలో సింధు కళాకారులు ఇంకా వివక్షతకు గురవుతూనే ఉన్నారు.ఈ సమస్యలన్నిటిపై ప్రజానాట్యమండలి యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ సమగ్ర సర్వే నిర్వహించి వారి సమస్యలను గుర్తించి 2026 మే నెల 2లో జానపద గ్రామీణ వృత్తి కళాకారులను సమీకరించి జిల్లా కలెక్టరేట్ ముందు మహాధర్నా నిర్వహిస్తామన్నారు. ఆత్మకూరు(ఎం) మండలం ప్రజానాట్యమండలి అధ్యక్షుడు సంఘపాక స్వామి, సింధు కళాకారులు పాల్గొన్నారు.



## కమ్యూనిటీ సోక్ పిట్ పరిశీలించిన ఎంపీఓ

**ఆత్మకూరు ఎం, ఏప్రిల్ 30/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పుల్లయిగూడెం గ్రామ పంచాయతీ గురువారం రోజున ఉపాధి హామీ పనికింద నిర్మితమవుతున్న కమ్యూనిటీ సోక్ పిట్ ను పరిశీలించిన మండల పరిషత్ అధికారి నారగోని శ్యామ్ కుమార్ గౌడ్. వీరివెంటా గ్రామ సర్పంచ్ నర్రాముల రామలింగయ్య యాదవ్,ఉపాధి హామీ ఏపీఓ బి రమేష్ గౌడ్,ఉపాధి హామీ టీఏ జే యాదిరెడ్డి,గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్,గ్రామ పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ నందిని సిదారెడ్డికి ఘన సత్కారం



**ఆత్మకూరు ఎం, ఏప్రిల్ 30/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా రచయితల సంఘం మరియు అనుబంధ సాహిత్య సంస్థల ఆధ్వర్యంలో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత మరియు ప్రజాకవి డాక్టర్ నందిని సిదారెడ్డిని ఆలేరు పట్టణ కేంద్రంలో గురువారం రోజు కొత్త తెలంగాణ చరిత్ర పరిశోధక బృందం కన్వీనర్ శ్రీరామోజు హరగోపాల్ మరియు శ్రీ రామకృష్ణ విద్యాలయం కరస్పాండెంట్ బండి రాజుల శంకర్,వెంకటరమణ జూనియర్ కాలేజ్ కరస్పాండెంట్ నాలం అయ్యప్ప మరియు నవ సామాజికవేత్త,విద్యావేత్త కమలాకర్ కుంతావత్ శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించడం జరిగింది.ఈ అభినందన సభ సందర్భంగా డాక్టర్ నందిని సిదారెడ్డి మాట్లాడుతూ కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు రావడం ఎంతో గర్వకారణమని, తెలుగు సాహిత్యాన్ని తన కలంతో కలల సహకారం కోరకై కృషి చేస్తానని సభాముఖంగా తెలియజేయడం జరిగింది.మట్టిలో మాణిక్యమై తెలుగు సాహిత్యన్ని తన భుజంపై మోస్తూ తెలుగు జాతికే గర్వకారణం అయిన డాక్టర్ నందిని సిధారెడ్డిని చూసి మనమందరం గర్వపడవలసిందిగా కొత్త తెలంగాణ చరిత్ర పరిశోధక బృందం కన్వీనర్ శ్రీ రామోజీ హరిగోపాల్ కొనియాడారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్

**ఆత్మకూరు ఎం, ఏప్రిల్ 30/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ గురువారం రోజున దొంతిరి సోమిరెడ్డి ఫంక్షన్ హాల్లో ఆలేరు వాస్తవ్యులు శివాని - సందీఫ్ ముదిరాజ్ వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించినారు. వీరివెంటా బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## సరస్వతి విద్యాలయం విద్యార్థుల అద్భుత విజయం మండల స్థాయిలో అగ్రస్థానాలు

**ఆత్మకూరు ఎం, ఏప్రిల్30/క్రైమ్ మిర్రర్:** తెలంగాణ రాష్ట్రంలో బుధవారం రోజున వెలువడిన పదవ తరగతి ఫలితాలలో సరస్వతి విద్యాలయం విద్యార్థులు మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాలను సాధించడం ఎంతో గర్వకారణం. వారు మా పాఠశాలలో 7వ తరగతి వరకు అభ్యసించి, అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివి ఈ విజయాన్ని అందుకున్నారు. అలాగే,ఇతర మండలాల్లో (కేజీబీవీ గురుకుల పాఠశాలలు)



చదువుకున్న సరస్వతి విద్యాలయం విద్యార్థులు కూడా జిల్లా మరియు మండల స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చడం ఆనందదాయకం. సరస్వతి విద్యాలయం చదువులకు నిలయం. సరస్వతి విద్యాలయంలో నాణ్యమైన విద్యతో పాటు క్రమశిక్షణ, ఆటలు,పాటలకు సమాన ప్రాధాన్యం ఇస్తాం. పిల్లల ఉన్నత విద్యాభివృద్ధి కోసం సరస్వతి విద్యాలయం ప్రోత్సహించడం జరుగుతుందని కరస్పాండెంట్ తొర్ర విష్ణు, ప్రిన్సిపాల్ పంజాల నర్సయ్య గౌడ్ అన్నారు.

## కానామెట్టు చెరువు కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలి

### అధికారుల నిర్లక్ష్యం, హైడ్రా తీరుపై సీపీఐ నేతల మండిపాటు...

**మాదాపూర్ క్రైమ్ మిర్రర్ :** మండల పరిధిలోని కానామెట్టు చెరువును కూకట్‌పల్లి సర్వే నంబర్‌తో కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఐ రాష్ట్ర నాయకులు పానుగంటి పర్వతాలు, టీ రామకృష్ణ డిమాండ్ చేశారు. శేరిలింగంపల్లి లో కోట్లు విలువచేసే భూములపై కన్నేసిన కబ్జాదారులు లేని సర్వే నంబర్లను సృష్టించి చెరువులు, నాలాలను మాయం చేస్తుంటే అధికారులు చోద్యం చూస్తున్నారని వారు మండిపడ్డారు. పేదల గుడిసెలను రాత్రికి రాత్రే కూల్చేస్తున్న హైడ్రా అధికారులకు ధనవంతుల అక్రమ నిర్మాణాలు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. హైడ్రాకు చిత్తశుద్ధి ఉంటే తక్షణమే



ఆ నిర్మాణాలను కూల్చివేసి, కబ్జాదారులపై కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని, లేకుంటే వారితో అధికారులు కుమ్మక్కయ్యారని ప్రజలు భావిస్తారని హెచ్చరించారు. ఈ వ్యవహారంపై కలెక్టర్, హైడ్రా అధికారులకు ఫిర్యాదు చేస్తామని, అప్పటికీ స్పందించకపోతే కోర్టు ద్వారా న్యాయపోరాటం చేస్తామని స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సీపీఐ నాయకులు కె.చందు యాదవ్, కె. వెంకటస్వామి, తుపాకుల రాములు, కాసిం, వెంకటేష్, జెట్టి శ్రీను, తిరుపతయ్య, కిరణ్, బాలస్వామి, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో పెరిగిన 'టావర్' సర్జరీలు

### గతేడాదితో పోలిస్తే 34 శాతం వృద్ధి....

కొండాపూర్ క్రైమ్ మిర్రర్ : నగరంలో తక్కువ కోతతో చేసే అధునాతన గుండె శస్త్రచికిత్సలు గతేడాదితో పోలిస్తే 34 శాతం పెరిగాయి. ముఖ్యంగా 60 ఏళ్లు పైబడిన వారిలో గుండె ప్రధాన కవాటం ఇరుకుగా మారే అయోర్టిక్ స్టెనోసిస్ సమస్యకు ట్రాన్స్‌క్యాథెటర్ అయోర్టిక్ వాల్వ్ రీప్లేస్‌మెంట్ (టావర్) చికిత్స విధానం ప్రాధాన్యం సంతరించుకుంది. హైదరాబాద్‌లో ప్రస్తుతం ఏటా 350 నుంచి 400 వరకు టావర్ సర్జరీలు జరుగుతున్నాయి.



ఆయాసం, అలసట, ఛాతీలో అసౌకర్యం వంటి లక్షణాలను వృద్ధాప్య సమస్యలుగా భావించి నిర్లక్ష్యం చేయరాదని ఏఐజీ హాస్పిటల్స్ కార్డియాక్ క్యాత్ ల్యాబ్ డైరెక్టర్, ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ అనుజ్ కపాడియా, క్యాత్ ల్యాబ్ కో-డైరెక్టర్, సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్ స్వరూప్ భరడి సూచించారు. ఆధునిక వైద్య సదుపాయాలు, నిపుణులైన వైద్య బృందాల కృషితో గతంలో శస్త్రచికిత్సకు అత్యంత ప్రమాదకరంగా భావించిన రోగులకు సైతం ఇప్పుడు టావర్ విధానం ద్వారా సురక్షితంగా వైద్యం అందిస్తున్నామని, తద్వారా రోగులు త్వరగా కోలుకుంటున్నారని వారు వివరించారు.

## తిమ్మాపురం గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం

**ఆత్మకూరు ఎం, ఏప్రిల్ 30/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండలం తిమ్మాపురం గ్రామంలో గురువారం రోజున పౌర హక్కుల దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో అందరును కలిసి మెలిసి ఉండాలని తారతమ్యాలు లేకుండా కులం మతం అనేది చర్చించకుండా అందరూ సమానంగా ఉండాలని సూచించారు.అనంతరం గ్రామ పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ మన రాజ్యాంగం ప్రకారం అందరు సమానమేనని కులాల గురించి ఏవ్వరు మాట్లాడ కూడదని అన్నారు. అలా మాట్లాడితే చట్టపరంగా చర్యలు తీసుకుంటారని అంటూ పలు సమాచారాన్ని ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోస్న లక్ష్మికిష్టయ్య యాదవ్, ఉప సర్పంచ్ బట్టు మహేష్,వార్డు సభ్యులు, తహశీల్దార్ కార్యాలయం రెవెన్యూ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు గుప్తా,పంచాయతీ కార్యదర్శి సిహెచ్ జనరంజన్, గ్రామ రెవెన్యూ అధికారి(వీఆర్వో) సంజీవ, అంగన్వాడీ టీచర్ బట్టు వైష్ణవి, ఆశవర్కరు రాచమల్ల రజిత,గ్రామస్తులు



బట్టు యాదయ్య, తోల్పునూరి భారతమ్మ, తోటకూరి రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు అధికారుల సేవలు వెలకట్టలేనివి: సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్

**సైబరాబాద్ క్రైమ్ మిర్రర్ :** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో పదవీ విరమణ పొందిన ఏడు మంది పోలీసు సిబ్బందిని సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సీపీ, రిటైర్ అయిన సిబ్బందికి పెన్షన్ పత్రాలు అందజేసి, పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించి ఆత్మీయంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్ మాట్లాడుతూ.. యూనిఫాం పోలీస్‌కు రెండో చర్మంలాంటిదని, ప్రజల కన్నీరు తుడిచి, వారికి సేవలు అందించిన ప్రతి పోలీసు అధికారి పదవీ విరమణ సమయంలో గర్వపడాలన్నారు. ప్రతి పోలీస్ అధికారి తన కుటుంబానికి రుణపడి ఉండాలన్నారు. పోలీసులు విధుల నిర్వహించే క్రమం లో వారి కుటుంబ సభ్యులు ఎన్నో త్యాగాలు చేస్తారని గుర్తు చేశారు. ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టి ప్రతిరోజూ వ్యాయామం చేయాలని, సమాజంలోని పౌరులతో సానుభూతితో, గౌరవంతో మెలగాలని సూచించారు. పదవీ విరమణ చేసిన పోలీసులు తమ అనుభవంతో పోలీస్ శాఖకు అవసరమైనప్పుడు సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా ఎస్ బీ ఏడీసీపీ రవికుమార్ డీసీపీగా ప్రమోషన్ పొందినందుకు సీపీ అభినందనలు తెలిపారు. తన పదవీ విరమణ సందర్భంగా ట్రాఫిక్ డీసీపీ రంజన్ రతన్ కుమార్ మాట్లాడుతూ..ప్రజలకు చేరువ



య్యేందుకు పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తోందని అన్నారు. ఒక కానిస్టేబుల్ కుమారుడిగా కెరీర్‌ను ప్రారంభించి, నేడు డీసీపీ స్థాయికి ఎదగడం పట్ల గర్వంగా ఉందన్నారు. పోలీస్ శాఖలో శారీరక శ్రమతో పాటు 'హ్యూమన్ ఇంటెలిజెన్స్' మరియు మేధోపరమైన కృషి ఎంతో కీలకమని ఆయన స్పష్టం చేశారు. తన విజయ ప్రస్థానంలో కుటుంబ సభ్యుల తోడ్పాటు మరవలేనిదని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. సైబరాబాద్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందిలో ట్రాఫిక్ 2 డీసీపీ రంజన్ రతన్ కుమార్, ఎస్‌బీ ఎస్ఐ పి. వెంకట్ రెడ్డి, ఏఆర్ఎస్ఐ కె. మురళీధర్ సంగారెడ్డి జిల్లా అటాచ్‌మెంట్‌తో సీఏఆర్ హెడ్క్వార్టర్స్‌లో, ఏఆర్ఎస్ఐ ఎన్. కృష్ణ సీఏఆర్ హెడ్క్వార్టర్స్‌లో, ఏఎస్ఐ వి. వెంకట సూర్యనారాయణ రాజు ఈఓడబ్ల్యూ సైబరాబాద్‌లో, డి. రాములు మోకిల పోలీస్ స్టేషన్‌లో, అలాగే జి. అశోక్, బార్బర్, సీఏఆర్ హెడ్క్వార్టర్స్‌లో విధులు నిర్వహిస్తూ తమ పదవీ విరమణ పొందారు. వీరి సేవలను అధికారులు అభినందిస్తూ, భవిష్యత్తులో ఆరోగ్యంగా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ, డీసీపీ క్రైమ్స్ ముత్యం రెడ్డి, డీసీపీ స్పెషల్ బ్రాంచ్ వై.వి.ఎస్. సుధీంద్ర, సైబర్ క్రైమ్స్ డీసీపీ టి. సాయి మనోహర్, విమెన్ అండ్ చిల్డ్రన్ సేఫ్టీ వింగ్ డీసీపీ సృజన కర్ణం, ఎస్‌బి ఏడీసీపీ రవికుమార్, మరియు వివిధ పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనభర్చిన ఆత్మకూరు(ఎం)జిపఉపా విద్యార్థులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన ఆత్మకూరు సర్పంచు దంపతులు బీసు ధనలక్ష్మి-చందర్ గౌడ్



**ఆత్మకూరు ఎం, ఏప్రిల్ 30/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండలం బుధవారం విడుదలైన పదవ తరగతి ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఆత్మకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సర్పంచ్ బీసు ధనలక్ష్మి-చందర్ గౌడ్ దంపతులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే 569/600 మార్కులతో జిల్లా స్థాయిలో ఆత్మకూరు(ఎం) మండలానికి 4 వ స్థానాన్ని, మరియు మండల ప్రథమ స్థానం తెచ్చిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆత్మకూరు విద్యార్థి దిగోజు. విష్ణు ప్రసాద్ మరియు 549/ 600 మార్కులతో మండల ద్వితీయ స్థానం పొందిన యాస. సుధాకర్ రెడ్డిలకు ప్రత్యేక అభినందనలు తెలియచేస్తున్నామని అన్నారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా మంచి ఫలితాలు సాధిస్తున్న ప్రభుత్వ పాఠశాలల్లోన్నే, తల్లి దండ్రులు తమ పిల్లల్ని చదివించాలని, అన్ని వసతులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల్ని చేర్పించండి అని ఈ సందర్భంగా తెలియచేస్తున్నామని సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ మాట్లాడుతూ అన్నారు.

## గుండ్ల మాచునూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 30:** హత్నూర మండల పరిధిలోని గుండ్ల మాచునూర్ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం స్థానిక సర్పంచ్ శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యాన్ని మధ్యవర్తులకు అమ్మి నష్టపోకూడదని సూచించారు. ప్రభుత్వం రైతుల ప్రయోజనార్థం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా నేరుగా ధాన్యం విక్రయించి లాభాలు పొందాలని కోరారు. అలాగే సన్న రకం వడ్లకు ప్రభుత్వం బోనస్ అందించనున్నట్లు తెలిపారు. రైతు శ్రేయస్సు కోసం ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గునుకుంట్ల శంకర్, గ్రామ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, వార్డు సభ్యులు జంగయ్య, మల్లమ్మ, మాజీ వార్డు సభ్యులు శ్రీశైలం, సిరి వెంకటేశం, మన్నె వీరేశం, ఐకెపి సీసీ రేణుక, గ్రామ ఐక్య సంఘం అధ్యక్షురాలు లక్ష్మీ, కార్యదర్శి లావణ్య, వీఓఏ కళావతి తదితరులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా నూతన డిఎం అండ్ హెచ్ఓ కు కెఎన్ఆర్ సేవాదళం సన్మానం



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి** రంగారెడ్డి జిల్లా నూతన డిఎం అండ్ హెచ్ ఓగా గురువారం బాధ్యతలు చేపట్టిన డాక్టర్ స్వర్ణకుమారి ని కెఎన్ఆర్ సేవాదళం వ్యవస్థాపక అధ్యక్షుడు బాబా మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పూల మొక్కను అందజేశారు. అనంతరం జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉంచేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలని డిఎం అండ్ హెచ్ ఓ ను కోరినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా డెమో అధికారి శ్రీనివాస్, ప్రోగ్రాం అధికారి అక్రమ్, ఏవో షఫీ, తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహణ

**ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన**

**సుమారు 300 మందికి వైద్య పరీక్షలు**

**క్రైమ్ మిర్రర్ , నేరేడుచర్ల** నేరేడుచర్ల పట్టణంలో సేవా కార్యక్రమాలకు కొత్త ఊపిరి పోసేలా లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో ఘనంగా గురువారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించబడింది. ఈ శిబిరం లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి షేక్ యూసుఫ్ అధ్యక్షతన, లయన్ దొండపాటి అప్పిరెడ్డి ఆర్థిక సహకారంతో, యశోద హాస్పిటల్ మలక్‌పేట్ వైద్య బృందం సౌజన్యంతో విజయవంతంగా జరిగింది. ఈ మెగా వైద్య శిబిరంలో గుండె, మూత్రపిండాలు, ఎముకల వ్యాధులు, డయాబెటిస్ మరియు స్త్రీల ఆరోగ్యానికి సంబంధించిన నిపుణ వైద్యులు పాల్గొని ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించారు. ముఖ్యంగా సుమారు 300 మందికి ఈసీజీ, 2డి ఈకో, కొలెస్ట్రాల్, క్యాల్షియం తదితర పరీక్షలు సుమారు రూ. 4000 విలువైన వైద్య పరీక్షలు పూర్తిగా ఉచితంగా నిర్వహించడం విశేషం. ఈ సందర్భంగా పాల్గొన్న ప్రముఖులు మాట్లాడుతూ, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్య, వైద్య మరియు సామాజిక సేవా కార్యక్రమాలను గ్రామీణ ప్రాంతాల ప్రజలకు




అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలకు తమ పూర్తి సహకారం అందిస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్‌లు బట్టు మధు, చల్లా ప్రభాకర్ రెడ్డి, ఎడవెల్లి సత్యనారాయణ రెడ్డి, చార్టర్ ప్రెసిడెంట్ కొనతం సీతారాం రెడ్డి, కోశాధికారి సరికొప్పుల నాగేశ్వరరావు, అలాగే లయన్స్ క్లబ్ సభ్యులు పోరెడ్డి శ్రీరామ్ రెడ్డి, కందిబండ శ్రీనివాసరావు, మూలగుండ్ల వెంకటరెడ్డి, బసవ కోటేశ్వరరావు, రూప బాలు, బాల వెంకటేశ్వర్లు, షావయ్య, గంధం, గుండా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# టిఎల్ఎఫ్ ఆధ్వర్యంలో ఇంటర్ విద్యార్థులకు సన్మానం



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి** కల్వకుర్తి పట్టణంలోని టీఎన్జీవో భవనంలో జేపీసీ చైర్మన్ సదానందం గౌడ్ అధ్యక్షతన తెలంగాణ లెక్చరర్స్ ఫోరం ఆధ్వర్యంలో ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పట్టణంలోని టీఎన్జీవో భవనంలో జేపీసీ చైర్మన్ సదానందం గౌడ్ అధ్యక్షతన తెలంగాణ లెక్చరర్స్ దూరం ఆధ్వర్యంలో సన్మానించారు. తెలంగాణ ఇంటర్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో టాప్ ర్యాంకులు సాధించి చక్కటి ప్రతిభను చాటి కల్వకుర్తి ప్రాంతానికి పేరు ప్రఖ్యాతులు తెచ్చిన షగుఫ్త నాజ్, మహమ్మద్ అలీ, ముస్తఖన్ ఆలీ, శ్రీశైలం విద్యార్థులను టీఎల్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రామకృష్ణ టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు బవాండ్ల వెంకటేష్ శాలువాకప్పి సన్మానించారు. సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదల, అంకితభావంతో గురువులు చెప్పిన ప్రకారం చదువుకొని రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించి కల్వకుర్తి ప్రాంతానికి మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చారని పేర్కొన్నారు. ప్రైవేట్ కళాశాలలో ఉన్నటువంటి అధ్యాపకులు అరకోర సౌకర్యాలు ఉన్నకూడా అక్షర జ్ఞానాన్ని నేర్పించి చక్కటి ప్రతిభావంతులుగా తీర్చిదిద్దుతున్నారని టీఎన్జీవో జిల్లా ప్రెసిడెంట్ భవండ్ల వెంకటేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమం నేత, సామాజిక విద్యావేత్త కల్వకుర్తి జేపీసీ చైర్మన్ సదానందం గౌడ్ గారు ప్రతిభవంతులైన విద్యార్థులను ప్రోత్సహిస్తున్న టువంటి విధానం హర్షనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో న్యూ ఎరా కళాశాల ప్రిన్సిపల్ మన్న సత్యం, కృష్ణవేణి కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, వై ఆర్ ఎం కళాశాల నవీన్, రామకృష్ణ, ప్రభుత్వ జూనియర్ కాలేజ్ లెక్చరర్స్ మల్లేష్ , రామస్వామి పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాల్లో జిల్లా మొదటి ర్యాంకు సాధించిన మదర్ తెరిసా హై స్కూల్ద

### విద్యార్థులను అభినందించిన పాఠశాల యాజమాన్యం



**ఆత్మకూరు ఎం,ఏప్రిల్ 30/ క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఇటీవల విడుదలైన ఎస్ఎస్సి పరీక్ష ఫలితాల్లో జిల్లా మొదటి ర్యాంకు సాధించిన మదర్ తెరిసా హైస్కూల్ విద్యార్థులని పాఠశాల కరస్పాండెంట్ చిన్నం సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో మొదటి స్థానాన్ని శిజా మహేవిష్, 583/600 రుబీనా జరీన్ 583 /600 మార్కులు సాధించి ప్రభంజన సృష్టించిందని, పాఠశాలలో 116 విద్యార్థులు ఉండగా 550 పైగా 9 మంది 500 పైగా 39 మంది అత్యధిక మార్కులు సాధించారని తెలిపారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ విద్యా సంవత్సరం మంచి ర్యాంకులు సాధించామని ధీమా వ్యక్తం చేశారు అనంతరం జిల్లా స్థాయి సాధించిన మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థులకు మదర్ తెరిసా హై స్కూల్స్ యాజమాన్యం అభినందించి శుభాకాంక్షలు తెలిపారు . ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు మరియు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

**సైబర్ నేరాలపై అవగాహనతోనే రక్షణ సాధ్యం**

**ఏదైనా సైబర్ మోసం జరిగితే వెంటనే 1930 కు ఫోన్ చేయండి**

**సూర్యాపేట జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకట నాగ ప్రసాద్**




**కోదాడ ఏప్రిల్ 30 ( క్రైమ్ మిర్రర్ )** బ్యాంకింగ్ సేవలు, పొదుపు పథకాల పై అవగాహన కలిగి ఉండి సైబర్ మోసాల బారినపడ కుండా ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలని సూర్యాపేట జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకట నాగ ప్రసాద్ అన్నారు. గురువారం రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా, జిల్లా లీడ్ బ్యాంక్ సూర్యాపేట జిల్లా ఆధ్వర్యంలో కోదాడ మండలంలోని గల కాపుగల్లు గ్రామంలో బ్యాంకింగ్ అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజలకు ఏటీఎం కార్డు, ఇంటర్నెట్ బ్యాంకింగ్ వంటి వివిధ డిజిటల్ చెల్లింపు విధానాలపై వివరంగా అవగాహన కల్పించబడింది.అంతేకాకుండా, ప్రస్తుత కాలంలో ఎక్కువగా జరుగుతున్న సైబర్ మోసాలు, క్యూఆర్ కోడ్ స్కామ్, లాటరీ స్కామ్, డిజిటల్ అరెస్టు, అధిక వడ్డీ వాగ్దానాలతో జరిగే మోసాల వంటి అంశాలపై ఉదాహరణలతో సమాచారం అందించారు. ఎలాంటి సైబర్ మోసం ఎదురైన వెంటనే 1930 నంబర్ కి ఫిర్యాదు చేయాలని, అలాగే ఓటీపీ, యూపీఐ పిన్ వంటి సున్నితమైన వివరాలు ఎవరితో పంచుకోకూడదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ ఆర్బీఐ అధికారులు అసిస్టెంట్ మేనేజర్ జయరాజ్, పిండి గణేష్ సాగర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకట నారాయణ, సిఏఫెల్ సిబ్బంది , చింతకుంట్ల సతీష్, చిలుముల అశోక్, దేవరశెట్టి సత్యనారాయణ ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సన్మానం



**30గండిపేట07దగండిపేట(క్రైం మిర్రర్):** పదవ తరగతి ఫలితాలలో రాజేంద్రనగర్ మండలంలోని అత్తాపూర్ పాఠశాల తెలుగు మీడియం విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి శంకర్‌రాథోడ్, ప్రధానోపాధ్యాయురాలు శ్రీలతలు విద్యార్థులను అభినందించి సన్మానించారు. తెలుగు మీడియం విద్యార్థి మహేష్ 548 మార్కులు సాధించి మండల స్థాయిలో అత్యధికంగా మార్కులు సాధించారు. అలాగే రూపశ్రీ 504 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచారు. రానున్న రోజుల్లో మరిన్ని మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియూ రాజేంద్రనగర్ మండల శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీనివాససాగర్, పాఠశాల ఇన్‌చార్జీ ప్రధానోపాధ్యాయురాలు రజియాబేగం, పాఠశాల గణిత ఉపాధ్యాయురాలు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో విద్యా కార్యక్రమాలు చేపట్టాలి

**-అకాడమిక్ ప్యానెల్ ఇన్స్పెక్షన్ ను తప్పనిసరి చేయాలి...**

**-మే 11 నుండి 17 వరకు విద్యా వారోత్సవాలు**

**-విద్యాశాఖ సెక్రటరీ యోగితా రాణా**





**యాదాద్రి జిల్లా,ఏప్రిల్ 30, క్రైమ్ మిర్రర్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మే 11 నుండి 17 వరకు విద్యా వారంలో భాగంగా పాఠశాలల్లో చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి గురువారం విద్యాశాఖ సెక్రటరీ యోగితా రాణా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివరించారు. ఇందులో భాగంగా మొదటి రోజు విద్యార్థులకు వేసవి శిక్షణ శిబిరాల ప్రారంభం, పాఠశాలల్లో చేపట్టబోవు సివిల్ పనుల ప్రారంభం, రెండవ రోజు పదవ తరగతిలో అనుత్తీర్ణత పొందిన విద్యార్థులకు ప్రత్యేక తరగతుల నిర్వహణ ప్రారంభం, మూడవ రోజు సర్పంచులు, మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్ల తో జిల్లా స్థాయి కార్యశాల నిర్వహించి విద్యా శాఖలో చేపడుతున్న కార్యక్రమాల పై అవగాహన కల్పించి ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయడం, నాలుగవ రోజు బడిబాట కార్యక్రమం, పేరెంట్ టీచర్ మీటింగ్ నిర్వహించడం, ఐదవ రోజు గ్రంథాలయ దినోత్సవం, ఆరవ రోజు కళలు మరియు సాంస్కృతిక పోటీల నిర్వహణ, ఏడవ రోజు జవహర్ బాల భవన్ రోజు గా నిర్వహించాలని సూచించారు. సమగ్ర శిక్షా పథకం కింద చేపట్టిన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, అకడమిక్ ప్యానెల్ ఇన్స్పెక్షన్ లను తప్పనిసరిగా చేయాలని కలెక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు అనురాగ్ జయంతి,స్థానిక సంస్థల అదనపు కలెక్టరు భాస్కర రావు, జిల్లా విద్యాశాఖాధికారి సత్యనారాయణ పాల్గొన్నారు.

## నార్సింగి పోలీస్‌స్టేషన్ పరిధిలో గుర్తు తెలియని మృతదేహం లభ్యం



**గండిపేట(క్రైం మిర్రర్):** గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన సంఘటన నార్సింగి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మంచిరేవుల గ్రామ పరిధిలోని ఆదిత్య విల్లాస్ సమీపంలో ఒక గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం ఉన్నట్లు సమాచారం అందిందన్నారు. వెంటనే సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించడా ఆదిత్య విల్లాస్ వెనుక భాగంలో 50--55 సంవత్సరాల వయస్సు గల వ్యక్తిని గుర్తించామన్నారు. మృతుడి గుర్తింపు కోసం చుట్టు పక్కల ప్రాంతాలో విచారణ చేపట్టిన ఎలాంటి వివరాలు లభించలేదన్నారు. అనారోగ్యంతో మృతి చెంది ఉండవచ్చునని పోలీసులు భావిస్తున్నారు. పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


# విద్యార్థులు కష్టపడితే లక్ష్యసాధన సులభం

**హైదర్‌గూడలోని రమేష్ ట్యూషన్ కరస్పాండెంట్లు వి.రమేష్, వి.రవీందర్**

**రైటప్: వనం సాయిఈశ్వర్(570/600)**

**పి.సాధనరెడ్డి(552/600)**

**కృతిక చిట్టిపాల(545/600)**







**30గండిపేట08 గండిపేట(క్రైం మిర్రర్):**

విద్యార్థులు కష్టపడి చదివితే అనుకున్న లక్ష్యాలను సులభంగా సాధించగలరని హైదర్‌గూడలోని రమేష్ ట్యూషన్ కరస్పాండెంట్లు వి.రమేష్, వి.రవీందర్‌లు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో రమేష్ ట్యూషన్ విద్యార్థులు సత్తాచాటారు. రాజేంద్రనగర్ మండలంలోనే అత్యుత్తమ మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచి రికార్డు సృష్టించారు. వనం సాయి ఈశ్వర్(570/600), పి.సాధనా రెడ్డి(552/600), కృతికా చిట్టిపల్లి(545/600), కొప్పుల తరుణి(541/600), పొనలూరి శ్రీసారని (523/600), భావేష్ సిరివి (520/600), పి.జోషిత (519/600), జిష్ణుప్రణవ్ (516/600), వై.ఉదయ్‌కుమార్ (511/600), కేశవచారి(503/600) మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభను కనబరిచారు. ట్యూషన్‌లో మొత్తం 35 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా అందులో 35కి 35 మంది ఉత్తీర్ణులైయ్యారని 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించి సన్మానించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం 100 శాతం ఉత్తీర్ణతతో ముందుకు ముందుకు సాగుతున్నామన్నారు. గత ఐదు సంవత్సరాల నుంచి విద్యార్థుల ప్రతిభను వెలికితీయడంలో మొదటిస్థానంలో నిలుస్తున్నామన్నారు. గత సీబీఎస్ఈ ఫలితాల్లో కూడా అత్తాపూర్‌లోనే టాప్‌గా రాజారెడ్డి 90.4 శాతంతో నిలిచాడన్నారు. ప్రతి విద్యార్థికి వ్యక్తిగత సహకారం అందిస్తు విద్యార్థుల అంతర్గత శక్తులను బయటికి తీయడం రమేష్ ట్యూషన్‌కే సాధ్యమన్నారు. ఇంతటి అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను, అధ్యాపక బృందాన్ని అభినందించారు.

# బస్ షెల్టర్ల తొలగింపుతో ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు

**- ది సిటిజన్స్ కౌన్సిల్ స్థాపక చైర్మన్, మణికొండ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ**

**30గండిపేట05 గండిపేట(క్రైం మిర్రర్):**

బస్‌షెల్టర్ల తొలగింపుతో ప్రయాణికులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ది సిటిజన్స్ కౌన్సిల్ స్థాపక చైర్మన్, మణికొండ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ అన్నారు. మణికొండలోని మర్రిచెట్టు నుండి శివాలయం వరకు బస్ షెల్టర్ల కొరత తీవ్రమైన ప్రజా సమస్యగా మారిందన్నారు. ప్రతి రోజు సుమారు 120 టీ.జీ.ఆ.ర్టీ.సీ బస్సులను ప్రధానంగా పేద, మధ్య తరగతి ప్రజలు వినియోగిస్తున్నప్పటికీ, ఇటీవల ఉన్న బస్ షెల్టర్లను మున్సిపల్ సిబ్బంది తొలగించడం వల్ల ప్రయాణికులు ఎండలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. బస్ షెల్టర్లు తొలగించిన ప్రదేశాలు ప్రస్తుతం వాణిజ్య అవసరాలకు వినియోగిస్తున్నట్లు సమాచారం మాత్రం ఆందోళనకరన్నారు. అలాగే మర్రిచెట్టు వద్ద బస్సులు ఆగడం వల్ల ట్రాఫిక్, భద్రతా సమస్యలు దిన దినంగా పెరుగు తున్నాయన్నారు. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, టీ.జీ.ఎస్.ఆర్టీసీ ద్వారా తక్షణమే బస్ షెల్టర్ల పునర్నిర్మాణం లేదా కొత్తగా ఏర్పాటు చేయడం అత్యవసరంన్నారు. ప్రజా రవాణాకు కనీస సదుపాయాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని ది సిటిజన్స్ కౌన్సిల్ స్థాపక చైర్మన్ సీతారాం ధూళిపాళ తెలియ జేనారు.



# షేరింగ్ ప్యాటర్న్ మార్పులు చట్ట విరుద్ధం మరియు పారదర్శకతకు భంగం

**- ది సిటిజన్స్ కౌన్సిల్**

**30గండిపేట06 గండిపేట(క్రైం మిర్రర్):** గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్, ఔటర్ రింగు రోడ్డు మధ్య హ్యాం మోడ్‌లో అమృత్ 2 క్రింద చేపట్టిన 471 ఎం ఎల్ డీ సామర్థ్యం గల సివరేజ్ ట్రీట్ మెంట్ 22 ప్లాంటుల నిర్మాణ టెండర్ విషయమై గవర్నమెంట్ ఆర్డర్ 484 లో షేరింగ్ ప్యాటర్న్ మార్పులు చట్ట విరుద్ధం మరియు పారదర్శకతకు భంగం, అవకతవక లపై ది సిటిజన్స్ కౌన్సిల్ తరపున హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు మేనేజింగ్ డైరెక్టర్ కు, తెలంగాణ రాష్ట్ర స్థాయి హై పవర్డ్ స్టీరింగ్ కమిటీ చైర్ పర్సన్ లకు ఫిర్యాదు చేనారు. సంబంధిత భారతదేశ హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ సెక్రటరీకి, తెలంగాణ రాష్ట్ర విజిలెన్స్ కమిషన్ కు కాపీ జత చేయడం జరిగిది. టెండర్ ఒప్పంద నిబంధనల ప్రకారం హ్యాం ఆర్టికల్ 7 ప్రకారం లీడ్ మెంబర్ కనీసం 51 శాతం వాటాను నిర్దిష్ట కాలం పాటు కొనసాగించాలన్నారు. ఈ లాక్-ఇన్ నిబంధనను జి ఓ ద్వారా మార్చడం తప్పు, ఆర్టికల్ 43 ప్రకారం ఒప్పంద సవరణలు రెండు పక్షాల అంగీకారంతోనే చెల్లుబాటు అవుతాయి కానీ ఇక్కడ జి.ఓ ఒక పక్ష పరిపాలనా ఉత్తర్వు ద్వారా మార్చడం ఒప్పందానికే వ్యతిరేకంన్నారు. టెక్నికల్ అర్హతలతో ఆటపట్టింపు టెండర్ సమయంలో జాయింట్ వెంచర్ భాగస్వాముల టెక్నికల్ అర్హతల ఆధారంగానే పనులు కేటాయించ బడతాయన్నారు. షేరింగ్ మార్పుతో టెక్నికల్ భాగస్వామి వాటా తగ్గితే, అర్హతలేని సంస్థ చేతుల్లో పని పడే ప్రమాదం ఎంతైనా ఉన్నదన్నారు. ప్రైయర్ కన్సెంట్ ఉల్లంఘన ముందస్తు అనుమతి లేకుండా చేసిన మార్పులను తర్వాత జి.ఓ ద్వారా సమర్థించడం పోస్ట్ ఫ్యాక్టో రెగ్యులరైజేషన్ మాత్రమే ఇట్టి చర్య చట్టబద్ధం కాదన్నారు.సమానత్వ సూత్రానికి భంగం టెండర్ తర్వాత జాయింట్ వెంచర్ షేరింగ్ మార్పు ఇతర పోటీ దారులకు న్యాయమైన అవకాశాన్ని నిరాకరించడం వంటిదేన్నారు. ఇది భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 కు విరుద్ధన్నారు. ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని చెల్లింపులను వెంటనే నిలిపివేయాలన్నారు. జాయింట్ వెంచర్ షేరింగ్ మార్పుపై స్వతంత్ర చట్టపరమైన ఆడిట్ నిర్వహించాలన్నారు. టెండర్ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలన్నారు లేనిపక్షంలో ఒప్పందాన్ని మొత్తంగా రద్దు చేయాలన్నారు. జి.ఓ ద్వారా కాంట్రాక్టు నిబంధనలు మార్చడం రూల్ ఆఫ్ లాకు విరుద్ధం కావున ఎలా మార్పు బద్దాయో ప్రజలకు స్పష్టత ఇవ్వాలని కౌన్సిల్ అధ్యక్షుడు బొమ్ము ఉపేంద్రనాథ్ రెడ్డి, ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణ్ రావు, కార్యదర్శి షేక్ ఆరిఫ్ మొహమ్మద్ లు డిమాండ్ చేస్తున్నారు.

# అత్తాపూర్ సర్కిల్ కార్యాలయంలో యూసిడి టీమ్‌తో జోనల్ కమిషనర్ సమీక్షా సమావేశం





**గండిపేట(క్రైం మిర్రర్):** అత్తాపూర్ సర్కిల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి అర్బన్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్(యూసిడి) టీమ్‌తో ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జోన్‌లో జరుగుతున్న యూసిడి కార్యకలాపాలపై సమగ్రంగా చర్చించారు. ప్రత్యేకంగా స్వయం సహాయక సంఘాలు(ఎస్‌హెచ్‌జిలు) ఏర్పాటుపై దష్టిరించాలని సూచించారు. ప్రజల్లో అవగాహన పెంచి మరిన్ని ఎస్‌హెచ్‌జి గ్రూపులను ఏర్పాటు చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. 99 డేస్ ఆఫ్ యాక్షన్ ప్లాన్ కార్యక్రమం కింద ఇప్పటి వరకు జోనల్ మొత్తం 195 ఎస్‌హెచ్‌జి గ్రూపులు ఏర్పాటు చేయబడినట్లు సమావేశంలో తెలియజేశారు. ఈ సంఖ్యను మరింత పెంచడానికి వార్డ్ స్థాయిలో విస్తృత ప్రచారం చేపట్టాలని సూచించారు. అలాగే మహిళల ఆర్థిక సాధికారతకు ఎస్‌హెచ్‌జిలు కీలకంగా మారాలని, ప్రతి అర్హత కుటుంబాన్ని ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలని కమిషనర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, యూసిడి సిబ్బంది పాల్గొన్నారు.

# పెండింగ్ పనులను పూర్తి చేయాలని డిప్యూటీ కమిషనర్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు



**గండిపేట(క్రైం మిర్రర్):** ప్రజా అవసరాలను గుర్తించి పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయాలని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పూలపల్లి కృష్ణారెడ్డి కోరారు. జీహెచ్ఎంసీ బండ్లగూడ పరిధిలోని 123 డివిజన్ పరిధిలో పలు పెండింగ్ పనులపై డిప్యూటీ కమిషనర్ సురేందర్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఆయన సానుకూలంగా స్పందించి వెంటనే పనులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ముఖ్యమంగా వీకర్‌సెక్షన్ కాలనీ, వెంకటేశ్వరానగర్ కాలనీ, విద్యానగర్ హిమగిరినగర్, హైదర్షాకోట్ నుంచి బైరాగిగూడ వరకు రోడ్డు వేస్తామని చెప్పడం జరిగిందన్నారు. అలాగే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భవనం హైదర్షాకోట్‌లో పెండింగ్ పని పూర్తి చేయిస్తామని చెప్పారన్నారు. ఈ కార్యక్రమంలో నార్సింగి వ్యవసాయ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్‌కుమార్, అంకెం శ్రీనివాస్ నేత, ఏ--బ్లాక్ అధ్యక్షులు దప్పు నవీన్‌కుమార్, మాజీ గోకరి సురేష్ గౌడ్, అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.